ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 24-07-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బ్రిటన్ ప్రధానమంత్రి కెయిర్ స్టార్మర్ తో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలపై చర్చలు జరుపుతారు.

3. 2006 ముంబై రైలు పేలుళ్ల కేసులో 12 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.

4. కర్ణాటక, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**LS - ADJOURN**

వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం కారణంగా లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశమైనప్పుడు , స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టారు. కానీ ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, ఇతర అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ వెల్ లోకి దూసుకెళ్లారు. ప్రతిపక్షాల ప్రవర్తన సభ గౌరవానికి అనుగుణంగా లేదని పేర్కొంటూ ప్రశ్నోత్తరాల సమయాన్ని సజావుగా సాగనివ్వాలని ఓం బిర్లా విజ్ఞప్తి చేశారు. సభ కు అంతరాయం కలిగించడం , ప్లకార్డులు ప్రదర్శించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిరసన తెలుపుతున్న సభ్యులు తిరిగి

తమ సీట్లకు వెళ్లి  కూర్చోవాలని విజ్ఞప్తి చేశారు.  ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తర్వాత , సభ్యులు  ప్రస్తావించాలనుకుంటున్న అంశాలపై మాట్లాడటానికి అనుమతిస్తానని అన్నారు. అయినప్పటికి ప్రతిపక్ష సభ్యులు తమ నిరసన  కొనసాగించడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.  అయితే   , ఈ గందరగోళ మధ్య , దేశ  వ్యాప్తంగా  CNG కవరేజీకి సంబంధించిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం  , సహజ వాయువు   శాఖ  మంత్రి హర్దీప్ సింగ్ పూరి సమాధానమిచ్చారు.

**బైట్ ... ఓం బిర్లా**

NSD

**LS DD FREE DISH**

దక్షిణ భారత భాషల ప్రాతినిధ్యంతో డిడి ఉచిత డిష్ తన పరిధిని విస్తరించిందని ప్రభుత్వం తెలిపింది. సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ లోక్ సభలో లిఖిత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో డిడి ఉచిత డిష్ లో దక్షిణ భారత భాషా ఛానెళ్ల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి టివి 9 తెలుగు, ఆస్తా కన్నడ, ఆస్తా తెలుగు - మూడు దక్షిణ భారత భాష ప్రైవేట్ ఛానెళ్లు డిడి ఫ్రీ డిష్ లో ప్రారంభించారని తెలియజేశారు. దూరదర్శన్ సొంత ప్రాంతీయ ఛానెళ్లైనా డిడి తమిళం, డిడి సప్తగిరి, డిడి చందన, డిడి యాదగిరి, డిడి మలయాళం కూడా ప్రారంభించినట్లు వివరించారు.

**NSD**

**PM - UK VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బ్రిటన్ ప్రధా  నమంత్రి కెయిర్ స్టార్మర్  తో ఆయన నివాసం చెకర్స్ లో రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాల    పై చర్చలు జరు  పుతారు. రక్షణ , వాణిజ్యం,  సాంకేతిక రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధానమంత్రి నిన్న రాత్రి బ్రిటన్ చేరుకున్నారు. కాగా , కేంద్ర వాణిజ్య

శాఖ మంత్రి పియూష్ గోయల్ , బ్రిటన్ వాణిజ్య మంత్రి జోనాథన్ రేనాల్డ్స్ ఈరోజు ఇద్దరు ప్రధానమంత్రుల సమక్షంలో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేస్తారు.

NSD

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**INDIA – CHINA VISA**

ఐదు సంవత్సరాల విరామం తర్వాత , భారతదేశం ఈరోజు నుంచి చైనా పౌరులకు పర్యాటక వీసాల జారీని తిరిగి ప్రారంభించింది. చైనా పౌరులు ఆన్‌లైన్ దరఖాస్తును పూర్తి చేసి , అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకుని, బీజింగ్, షాంఘై, గ్వాంగ్‌జౌ లోని భారత వీసా దరఖాస్తు కేంద్రాలకు వారి పాస్‌పోర్ట్ , ఇతర అవసరమైన పత్రాలను వ్యక్తిగతంగా సమర్పించిన తర్వాత భారతదేశానికి పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చని బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపింది.

**NSD**

**SC STAYS BOMBAY HC ORDER**

2006 ముంబై రైలు పేలుళ్ల కేసులో 12 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. 2006 నాటి ముంబై రైలు పేలుళ్ల కేసులో 12 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన క్రిమినల్ అప్పీళ్లలో సుప్రీంకోర్టు ఈరోజు నోటీసు జారీ చేసింది. మహారాష్ట్ర తరపున హాజరైన భారత సొలిసిటర్ జనరల్ - తుషార్ మెహతా , తీర్పు తర్వాత జైలు నుండి విడుదలైన నిందితులను లొంగిపోవాలని ఆదేశించాలని తాను కోరడం లేదని జస్టిస్ ఎంఎం సుందరేష్ , జస్టిస్ ఎన్కె సింగ్ లతో కూడిన ధర్మాసనానికి

తెలిపారు. అయితే , హైకోర్టు తీర్పులో చేసిన కొన్ని పరిశీలనలు - మహారాష్ట్ర వ్యవస్థీకృత నేరాల నియంత్రణ చట్టం కింద పెండింగ్‌లో ఉన్న ఇతర కేసుల విచారణను ప్రభావితం చేస్తాయని పేర్కొంటూ – ఈ తీర్పును నిలిపివేయాలని అభ్యర్థించారు.

**NSD**

**HARDEEP - ETHANOL BLENDING**

భారత్ ఐదేళ్ల ముందుగానే పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలిపే లక్ష్యాన్ని చేరుకుందని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. 2014లో కేవలం 1.5 శాతం నుండి 2025లో 20 శాతానికి పెరిగిందని ఈ క్లీన్ ఎనర్జీ పెరుగుదల 1.36 లక్షల కోట్ల రూపాయల విదేశీ మారకాన్ని ఆదా చేసిందని మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. దీనివల్ల రైతులకు 1.18 లక్షల కోట్ల రూపాయలు చెల్లించామని , 698 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించామని హర్దీప్ సింగ్ తెలిపారు.

NSD

**IMD WEATHER:**

కర్ణాటక, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఛత్తీస్‌గఢ్ , కోస్తాంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, దక్షిణ కర్ణాటక, తెలంగాణలలో కూడా ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని IMD పేర్కొంది. రాబోయే ఏడు రోజుల్లో ఉరుములు మెరుపులతో , ఈదురుగాలులు కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**NSD**

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 27న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 124వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార,

ప్రసార శాఖ YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

## NSD

**FIDE WORLD CUP CHESS TORUNMENT**

జార్జియాలోని బటుమిలో నిన్న జరిగిన ఫిడే 2025 మహిళల ప్రపంచ కప్ చెస్ సెమీఫైనల్‌లో భారత్ కు చెందిన దివ్య దేశ్‌ముఖ్ - చైనాకు చెందిన టాన్ జోంగ్యిని ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో , దేశ్‌ముఖ్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో కూడా స్థానం సంపాదించింది.

**NSD**

**CRICKET-IND-ENG TEST**

ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ క్రికెట్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ లో జరుగుతున్న నాల్గవ టెస్ట్ మ్యాచ్ లో రెండవ రోజు భారత్ తన తొలి ఇన్నింగ్స్ ను ఈరోజు తిరిగి ప్రారంభిస్తుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు, మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 83 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది.

NSD

**J&K AMARNATH YATRA**

జమ్మూ కాశ్మీర్‌లో, ఇప్పటి వరకు 3 లక్షల 42 వేల మందికి పైగా అమర్నాథ్ యాత్రికులు మంచు శివలింగాన్ని దర్శించుకున్నారు. అయితే కొత్తగా 3 వేల 5 వందల మంది యాత్రికుల బృందం జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుండి ఈరోజు కాశ్మీర్‌లోని శ్రీ అమర్నాథ్ బేస్ క్యాంపులకు బయలుదేరింది.

**NSD**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

**SB :: MADHVI DPP 24.07.2025**

**LS - ADJOURN**

Lok Sabha has been adjourned till 2 PM following the ruckus created by the Opposition over various issues. When the Lok Sabha met at 11 AM, Lok Sabha Speaker Om Birla took up Question Hour, but the Opposition members started sloganeering and trooped into the well of the House demanding discussion on Special Intensive Revision in Bihar and other issues. Mr Birla appealed to the opposition to allow Question Hour, saying that their conduct is not per the dignity of the House. He expressed concern about creating a disruption and displaying placards inside the House. He urged the protesting members to go back to their seats and allow the House to function. Mr Birla said, after completion of the Question Hour, he will allow members to speak on the issues under the rules they want to raise. But the Opposition members did not pay heed to his appeal and continued with their protest. As the pandemonium continued, the Speaker adjourned the House till 2 PM. However, amid the noisy scene, Union Minister of Petroleum and Natural Gas Hardeep Singh Puri replied to a question related to CNG coverage across the country.

**<><> PARLIAMENT TEAM/ MAIL/ 1146 HRS**

**SHUKLA MP-I 24.07.2025**

**LS DD FREE DISH**

Government has said that DD Free Dish has expanded its reach with greater South Indian language representation. In a written reply in Lok Sabha, Minister of State for Information and Broadcasting Dr L Murugan said Government has taken various proactive measures to increase the representation of South Indian language channels on DD Free Dish. He informed that for better regional representation, slots had been reserved for South Indian language channels in the e-auctions of DD Free Dish platform. Eligibility norms have been simplified to ensure greater participation from private broadcasters in the southern region. Three additional South Indian language private channels - TV9 Telugu, Aastha Kannada and Aastha Telugu, have been onboarded on DD Free Dish since

1st April this year. Doordarshan's own regional channels, such as DD Tamil, DD Saptagiri, DD Chandana, DD Yadagiri, and DD Malayalam have also been onboarded.

**CB/Suparna/0448**

**PM-UK VISIT**

Prime Minister Narendra Modi will hold talks with his British counterpart Keir Starmer in London today. The wide-ranging talks are expected to focus on imparting a new momentum in the strategic ties between the two countries. Prime Minister Modi arrived in UK last night on a two-day visit to expand the bilateral ties in areas of defence, trade and technology. The two countries will also sign a landmark Free Trade Agreement (FTA). We have a report from our correspondent:

**[V/C-RAJESH BALI-01 MIN 37 SECS]**

"Last evening when Mr Modi reached at the place of his stay, he was welcomed with much enthusiasm by the Indian diaspora waiting to see him. The Prime Minister shook hands with many as the crowd cheered him as the cultural troops played music of different states of India. Some of the persons including women got emotional as well seeing Mr Modi face to face.

**INDIA-CHINA VISA**

India will resume issuing tourist visas to Chinese citizens from today, after a gap of five years. In a social media post, Indian Embassy in Beijing said that Chinese citizens can apply for a tourist visa to India after completing an online application, scheduling an appointment and personally submitting their passport and other required documents to the Indian Visa Application Centers in Beijing, Shanghai, and Guangzhou.

**SB::CR DP-I 24.07.2025**

**SC STAYS BOMBAY HC ORDER**

The Supreme Court of India has stayed the Bombay High Court's order, which acquitted all 12 accused in the 2006 Mumbai train blasts case.

The Supreme Court today issued notice in the criminal appeals filed by the State of Maharashtra challenging the Bombay High Court's judgment, which acquitted all 12 accused in the 7/11 Mumbai train blasts case of 2006. Solicitor General of India Tushar Mehta, appearing for the

State of Maharashtra, told the bench comprising Justice MM Sundresh and Justice NK Singh, that he was not seeking an order to direct the accused persons, who have been released from prison following the judgment, to surrender. However, he requested a stay of the judgment, saying that some of the observations made by the High Court in the judgment can impact other pending trials under MCOCA (the Maharashtra Control of Organised Crime Act).

**<><>MANOGYAN/ NET/1150 HRS**

**HARDEEP - ETHANOL BLENDING**

Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri has said that India has hit 20 percent ethanol blending in petrol five years ahead of target. In a social media post, Mr Puri said this clean energy leap from just 1.5 percent in 2014 to 20 percent in 2025 has saved 1.36 lakh crore rupees in forex. He said this has paid 1.18 lakh crore rupees to farmers and cut 698 lakh tonnes of carbon dioxide emissions.

**IMD**

India Meteorological Department (IMD) has forecast very heavy to extremely heavy rainfall over Coastal Karnataka, Konkan, Goa and Madhya Maharashtra today. The IMD also predicted heavy to very heavy rainfall over Chhattisgarh, Coastal Andhra Pradesh, Gangetic West Bengal, Odisha, South Interior Karnataka and Telangana today. Heavy rainfall is also expected in parts of Northwest, Northeast and Southern Peninsular India today with thunderstorms, gusty winds and lightning prevailing over the next seven days. Meanwhile, Delhi NCR is likely to witness heavy rainfall during the day.

**FIDE Women's World Cup**

In Chess, India's Divya Deshmukh beat China's Tan Zhongyi in Game 2 of the FIDE Women's World Cup 2025 semifinal to secure a spot in the final, in Batumi, Georgia yesterday. With this win, Deshmukh also claimed a spot in the Candidates tournament.

**CRICKET**

In Cricket, India will resume their first innings against hosts England on Day two of the fourth test of the Anderson-Tendulkar Trophy series at Old Trafford in Manchester today. The match will begin at 3:30 PM Indian

Standard Time. Earlier, Bad light brought early stumps on Day One with India reaching 264 for 4 in 83 overs. Earlier, England won the toss and opted to bowl. Currently, visitors are trailing 1-2 in the five match series.

**SB :: MADHVI DP-I 24.07.2025**

**J&K AMARNATH YATRA**

In Jammu and Kashmir, more than 3.42 lakh Yatris had 'Darshan' so far, while a fresh batch of 35 hundred pilgrims left the Bhagwati Nagar Yatri Niwas in Jammu for the Valley today from Jammu towards the two base camps of Shri Amarnath in Kashmir. Akashvani Jammu Correspondent reports that more than 3.42 Yatris have performed the ongoing Amarnath Yatra during the last 21 days as the huge rush of pilgrims continues unabated. The officially expected figure of 3.50 lakh Yatris performing the Yatra this year is likely to cross today only, while there are still 17 days for its conclusion. The Yatra has been ongoing peacefully and smoothly, and this has encouraged devotees to come in record numbers. The fresh batch of Yatris left the base camp in a cavalcade of 140 vehicles early this morning. The batch included 2704 Men, 675 Women, 12 Children, 81 Sadhus & 28 sadhvis. Of these 832 pilgrims left for Baltal base camp at 3:25 AM and 2668 for Pahalgam base camp at 4:01 AM, from where they will proceed for their further journey to the holy cave. The Bhumi Pujan of 'Chhari Mubarak' of Lord Shiva was performed at Pahalgam on July 10th. The Chhari Mubarak was then taken back to its seat at the Dashnami Akhara building. It will start its final journey towards the cave shrine from Dashnami Akhara temple in Srinagar on August 4th and reach the holy cave shrine on August 9th, marking the official conclusion of the Yatra. The Yatra started on July 3rd and will end after 38 days on August 9th, coinciding with Shravan Purnima and Raksha Bandhan.

**N. GULSHAN RAINA /JAMMU/MAIL/ 1020 HRS**